TELTEL/2023/87917

# జనంవెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం



విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 321 | మంగళవారం 11 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజిలు : 8 | వెల : 6 /-


## ఎమ్మెల్యేల అనర్హత కేసు మరోసారి సుప్రీం కీలక వ్యాఖ్యలు

**జనం వెలుగు, న్యూఢిల్లీ:–** తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన విచారణ వాయిదా పడింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకటరావు సహా ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లతో కలిపి కేసు విచారణ జరిగింది. జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. రీజనబుల్ టైమ్ అంటే ఏంటి? అని మరోసారి సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పది నెలలు అనేది రీజనబుల్ టైం కాదు అని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది సుప్రీం కోర్టు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు



చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సమయంలో రీజినబుల్ టైం అంటే ఏంటి.. పది నెలలు రీజనబుల్ టైం కాదని ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి కూడా కేసు విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్యంనామసుందరం వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.



చిగురించే వసంతల్ని

శిశిరాలుగా మార్చి

బాబ్రీ నుంచి

దండకారణ్యం దాకా

ప్రజల నెత్తుటిలో

వికసించిన చరిత్రే నీది..!

దర్పల్లి సాయికుమార్

జనంవెలుగు, స్టేట్ ఇంచార్జి

## బీఆర్ఎస్ పై మహేష్ గౌడ్ ఫైర్

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 10:–** బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో కారు దుకాణం బంద్ అయ్యిందన్నారు. లోక్‌సభ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్– బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ –4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కారు పార్టీకి అభ్యర్థులు దొరకలేదన్నారు. తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలుంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని చెప్పుకొచ్చారు. పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందండం బీజేపీకి ఆనవాయితీగా వస్తుందన్నారు టీపీసీసీ. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. కుల గణన సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందన్నారు. కేటీఆర్–కవిత–హరీష్ మధ్య గేమ్ మొదలైందన్నారు. బీసీల గురించి ఆయా నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యుల కోసం రీసర్వే జరపమని అడిగే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం



కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెర వేరుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. ఫాం హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకని సూటిగా ప్రశ్నించారు మహేష్ కుమార్ గౌడ్. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో సేద తీరుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బిసిలంతా మరో తెలంగాణ పోరాటం చేయాలి బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత



**జనం వెలుగు, ఆర్మూర్:–** తెలంగాణ రాష్ట్ర సాధనకై చేసిన పోరాటంలా బిసిలంతా ఏకమై, మరో తెలంగాణ పోరాటంలా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ కులంలో ఎంత జనాభా ఉందో కులగణను లెక్కలను రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు భయట పెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 లోనే 52 శాతం బిసిలు ఉన్నట్లు కేసిఆర్ లెక్కలను తేల్చారని ఆమె తెలిపారు. బిసిల సంఖ్యను తక్కువ చేసి చూపించడం శోచనీయ మని, ఈ తప్పుడు లెక్కలను చెప్పి ఏకంగా పార్లమెంటునే రాహుల్ గాంధీ తప్పుద్రోవ పట్టించాడన ఆమె ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చేంత వరకు ఈ మా పోరాటం ఆగదని ఆమె అన్నారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదని ఆమె మండిపడ్డారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెసులో చేరారని జగిత్యాలలో ఉప ఎన్నిక పెడితే కాంగ్రెసు అడ్రసుగల్లంతు అవుతొందని ఆమె అన్నారు. కేసిఆర్ పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టు నీటిని వినియోగించడం లేదని, రైతాంగానికి కాళేశ్వరం నీటిని విడుదల చేయాలని, మహిళలకు 2500 రుపాయలు, వృద్దులకు 4000 రుపాయల ఫించన్లు ఇవ్వకుండా కాంగ్రెసు పార్టీ మోసం చేసిందని ఆమె అన్నారు.

## కొత్త రేషన్ కార్డులపై గందరగోళం

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 11:–** తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా పౌరసరఫరాల శాఖ ఈసేవ డైరెక్టర్‌కు కూడా లేఖ రాసింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా అన్ని మీసేవ కేంద్రాల్లో స్వీకరించాలని లేఖలో పేర్కొంది. ఈమేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు మీ సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇచ్చింది. శనివారం ఉదయం వరకు ఆప్షన్ ఉంది. శనివారం ఉదయం ఈ ఆప్షన్ మాయమైంది. అప్పటికే అర్హులు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. అయితే ఆప్షన్



తొలగించిన విషయం తెలియని మీసే వకేంద్రాల నిర్వాహకుల దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నించారు. తర్వాత ఆప్షన తొలగించిన విషయం గుర్తించి విషయం చెప్పడంతో అందరూ నిరాశగా వెనుదిరిగారు. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజావాణి దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తామని తెలిపారు. ఈ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ చేయించడం తమ ఉద్దేశమన్నారు. ఇక ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో ఏమైనా మర్పులు, చేర్పులు ఉంటే మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆర్ఎంపి లకు శిక్షణ అందించాలని విజ్ఞప్తి



**జనంవెలుగు, కుంటాల:–** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సల అందిస్తున్న ఆర్ఎంపిలకు శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు మోహన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన తర్వాత వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శిక్షణను కల్పించకపోవడానికి తోడు టీఎంసీ దాడులతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు సురేష్ మాజీ అధ్యక్షులు రమేష్, శ్రీనివాస్, రవి, రాజురాయ్ తదితరులు పాల్గొన్నారు.

### కులగణన పేర బిసిలను మోసగించిన కాంగ్రెసు

**జనం వెలుగు, ఆర్మూర్:–** అధికారదాహంతో కులగణన పేరుతో బిసిలను బహిరంగంగా కాంగ్రెసు పార్టీ మోసగించిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. గత అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించాడని ఆయన ఆరోపించాడు. బిసిల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి బిసిల ఆత్మ గౌరవంపై కాంగ్రెసు ప్రభుత్వం దెబ్బ కొట్టిందని ఆయన దుయ్యబట్టాడు. రేషన్ కార్డుల కేటాయింపు, ఇండ్ల మంజూరి, ఆరు గ్యారంటీల వర్తింపులో తమ వాటా తగ్గుతుందనే భయం బిసి ప్రజల్లో నెలకొందని ఆయన తెలిపాడు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కామారెడ్డి సభలో బిసిలకు లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని, బిసి సబ్ ప్లాన్ తీసుకొస్తామని కాంగ్రెసు నమ్మ బలికిందని ఆయన అన్నాడు. ప్రభుత్వ కాంట్రాక్టులో ప్రోక్యూర్ మెంటులో 42 శాతం బిసిలకు కల్పిస్తామని కాంగ్రెసు పార్టీ ఆశ చూపిందని, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి 15 మాసాలవుతున్న బిసి డిక్లరేషన్ అమలు కోసం ప్రభుత్వం నయాపైసా కేటాయించలేదని ఆయన ఆరోపించాడు. కొత్తగా బిసి కులాల కోసం



కార్పోరేషనులను ఏర్పాటు చేస్తామని ఒక్కో కార్పోరేషన్ కు 50 కోట్ల రూపాయల నిధులను ఇస్తామని ఇచ్చిన హామీకి అతీగతి లేకుండా పోయిందని ఆయన విమర్శించాడు. బిసిల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి సుమారు 22 లక్షల మంది బిసిలు లేనట్లు చిత్రీకరించడం రేవంత్ ప్రభుత్వ దుర్నీతి అని ఆయన వ్యాఖ్యానించాడు. బిసిల కుల గణనను రీ సర్వే జరిగే వరకు బిసిలకు సరైన న్యాయం జరిగే వరకు బిసిలకు న్యాయమైన వాటా దక్కేంత వరకు తమ పోరు ఆపేది లేదని ఆయన స్పష్టం చేశాడు.